
# నవభూమి

## జిల్లా అనుబంధం

28 జులై,2025 సోమవారం పేజీలు:8

www.epaper.navabhoomi.in

# కేంద్రం యూరియా సరఫరా చేయాలి

## ❑ మీడియా సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**కొత్తగూడెం జులై 27 నవభూమి ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రానికి తగినంత యూరియా సరఫరా చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ లో మంత్రి తుమ్మల మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులకు యూరియా అందకపోవడం వల్ల తీవ్ర సంక్షోభం నెలకొనడంతో, కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణలో ఖరీఫ్ పంటల సాగు ఉద్ధృతంగా సాగుతున్న నేపథ్యంలో, ఆగస్టు 2025 నెలలో యూరియా వినియోగం 3 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో కేంద్ర ఎరువుల శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా కు లేఖ రాసిన తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్రానికి అదనంగా మూడు లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించాలన్నారు. ఇప్పటికే జూన్, జూలై నెలల్లో యూరియా సరఫరా తక్కువగా ఉండటంతో, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని లేఖలో స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 1.16 కోట్ల ఎకరాల పంటలలో ముఖ్యంగా వరి, పత్తి, మక్క వంటి ప్రధాన పంటలకు యూరియా అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రం వద్ద 1.45 లక్షల మెట్రిక్ టన్నుల మాత్రమే మిగిలి ఉండగా, ఏప్రిల్ నుండి జూలై 2025 మధ్య కాలంలో 2.37 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా లోటు నమోదైనట్టు తెలిపారు. ఈ లోటు వల్ల సాగు ప్రక్రియకు అంతరాయమయి పంట దిగుబడి నాణ్యతపై ప్రభావం చూపే ప్రమాదం ఉందన్నారు. ఈ పరిస్థితుల్లో రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకొని, అవసరమైన యూరియాను సమయానికి సరఫరా చేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి ఇప్పటివరకు అందించిన సహాయానికి కేంద్రానికి కృతజ్ఞతలు తెలుపుతూ, రైతులకు మద్దతుగా మరింత సహకారం అందించాలని లేఖలో కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేకాధికారి సురేంద్రమోహన్, ఎంపీ రామ సహాయం రఘురామ రెడ్డి, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా కార్యదర్శిగా సాబీర్ పాషా

## ❑ 3వ సారి ఏకగ్రీవ ఎన్నిక



**కొత్తగూడెం / అశ్వారావుపేట జులై 27 నవభూమి ప్రతినిధులు:** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శిగా ఎస్కే సాబీర్ పాషా ఎన్నికయ్యారు. అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలోని శ్రీశ్రీ ఫంక్షన్ హాల్ (మియాజానీ నగర్) లో రెండవ రోజు ఆదివారం జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ 3వ మహాసభల్లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య సమక్ష్యంలో ఈ ఎన్నిక ఏకగ్రీవమైంది. ఈ మహాసభలో సిపిఐ నూతన జిల్లా కౌన్సిల్ ను ఎన్నుకున్నారు. 79 మంది కౌన్సిల్ సభ్యులు, 27 మంది కార్యవర్గ సభ్యులు, మరో ముగ్గురు ఆహ్వానితులుగా 30 మందితో కార్యవర్గాన్ని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. విద్యార్థి దశ నుండి కమ్యూనిస్టు పార్టీలో చురుకైన పాత్ర పోషించి విద్యార్థి, కార్మిక ఉద్యమాల్లో తనదైన భూమిక పోషించిన పాషా మూడో సారి జిల్లా కార్యదర్శిగా ఎంపిక కావడం పట్ల పలువురు హర్యం వ్యక్తం చేస్తున్నారు. 1995లో ఏఐఎస్ఎఫ్ కొత్తగూడెం కార్యదర్శిగా పనిచేస్తూ సిపిఐ సభ్యత్వం తీసుకున్నారు. ఏడు సంవత్సరాల పాటు విద్యార్థి విభాగం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శిగా విధులు నిర్వహించారు. 2001లో ఏఐఎస్ఎఫ్ ఉమ్మడి ఏపీ రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యలు చేపట్టారు. పార్టీ అవసరాల నిమిత్తం 2002 లో కొత్తగూడెం పట్టణ సిపిఐ కార్యదర్శిగా ఎంపికయ్యారు. 2005 నుండి 2010 వరకు కొత్తగూడెం మున్సిపల్ వైస్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయన 2009-2017 వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శిగా పని చేశారు. 2017లో కొత్తగూడెం జిల్లా కార్యదర్శిగా పాల్వంచలో జరిగిన జిల్లా మహాసభల్లో తొలిసారి ఎంపికయ్యారు. రెండో సారి మణుగూరు మహాసభల్లో, అశ్వారావుపేటలో జరిగిన 3వ జిల్లా మహాసభలో మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎంఏ సోషయాలజీ చదువుకున్న పాషా మొదటి నుండి వామపక్ష భావాజాలంతో ఉండే వారు. కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు శాసన సభ్యునిగా విజయం సాధించడానికి కీలకపాత్ర పోషించారు. జిల్లాలో మంచి పట్టున్న నాయకుడు కావడంతో మూడో సారి కూడా ఆయనకే పట్టం కట్టారు. ఇందులో భాగంగా పాషా మాట్లాడుతూ చిన్ననాటి నుండి వామపక్ష భావజాలంతో పెరిగిన తనను పార్టీ గుర్తించిందని, తనపై పెట్టిన పెద్ద బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి పార్టీ పురోభివృద్ధి కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు శాలువాలతో సత్కరించి పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు.

# మొక్కలు దేశ ప్రగతికి ప్రతీకలు



**కొత్తగూడెం జులై 27 నవభూమి ప్రతినిధి:** మొక్కలు దేశ ప్రగతికి ప్రతీకలు అని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస రాజు అన్నారు. ఆదివారం చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మిషన్ ప్లాంటేషన్ ఒక మిలియన్ ట్రీస్ క్యాంపెయిన్ భాగంగా కొత్తగూడెం ఈద్గా, చాతకొండ అబ్దుల్ వహీద్ మస్జిద్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పాల్గొన్న ఈ పిల్లలను చేస్తుంటే ముచ్చటగా ఉంది, భవిశత్ తరాలకు సి ఐ ఓ పిల్లలు మార్గదర్శకంగా నిలుస్తున్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని అన్నారు. జమాత్ ఏ ఇస్లామి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ తాజుద్దీన్ ఖాన్,మహిళా అధ్యక్షురాళ్లు షెహనాజ్, సఫూరా సుమయ్య మాట్లాడుతూ మనం భూమిపై నాటే ప్రతి మొక్క మన జీవితంలో ఉపయోగ పడుతుందని, మరణానంతరం సృష్టికర్త మనకు స్వర్గంలో ఇంతకంటే మంచి ప్రతిఫలాన్ని ఇస్తాడని చెప్పారు. జమాత్ ఏ ఇస్లామీ హింద్ పట్టణ సౌత్, నార్త్ అధ్యక్షులు జహంగీర్ షరీఫ్, ఉమర్ యజ్ఞాని ఫారూఖ్, స్త్రీలు, పిల్లలు, ప్రతి ఒకరిక మొక్కలు అందచేసిన ఫారెస్ట్ అధికారులు, సింగరేణి అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. 400 పైగా మొక్కలు నాటారు. దేశ వ్యాప్తంగా 10 లక్షలు మొక్కలు సి ఐ ఓ ఆధ్వర్యంలో నాటారు. పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి ఈద్గా వరకు మొక్కలు నాటాలని ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓలు వెంకటేశ్వరరావు, కాంతారావు జమాత్ సభ్యులతో పాటుగా ఎక్ మినార్ మస్జిద్ అధ్యక్షులు హబీబ్,పట్టణ మహిళా అధ్యక్షురాళ్లు జరీన్ ఎజాజ్, ముంతాజ్ బేగం, జి ఐ ఓ పట్టణ అధ్యక్షురాలు కుమారి ఆయేషా, డాక్టర్ సుమయ్య తబస్సుం తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరాములవారిని దర్శించుకున్న గిరిజన సహకార సంస్థ చైర్మన్ కొట్నాక తిరుపతి

**భద్రాచలం జూలై 27 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కొట్నాక తిరుపతి భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకున్నారు. ఆదివారం నాడు స్వామివారి దర్శనానికి ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా బలపీఠం వద్ద ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం అంతరాలయంలోని మూలవరుల వద్ద ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం లక్ష్మీ తయారమ్మవారిని ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. అర్చక స్వాములు స్వామివారి విశిష్టతను తెలిపి స్వామి వారి పట్టు వస్త్రాలు, తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు పలికారు. ఈ కార్యక్రమంలో జిసిసి డి యం సమ్మయ్య, మేనేజర్ జయరాజు, మానవహక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, గిరిజన సంఘం నాయకులు పూనెం ప్రదీప్ కుమార్, తెల్లం నరేష్, పూనెం కృష్ణ, వేద పండితులు లింగాల శర్మ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లు చారిత్రాత్మక పథకం

- రైతులకు సరిపడా యూరియా అందించే బాధ్యత ప్రభుత్వానిది
- ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
- ఉమ్మడి జిల్లా అధికారులతో సమీక్షా సమావేశంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క





**కొత్తగూడెం (ఎంఏ వాహాబ్ / జమీల్ అహ్మద్) జులై 27 నవభూమి ప్రతినిధులు:** ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల పురోగతిపై కలెక్టరేట్లో ఆదివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాకాటి శ్రీహరి, రాష్ట్ర వ్యవసాయ,సహకార, మార్కెటింగ్,చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ,గృహనిర్మాణ, సమాచార,పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

సమీక్షలో జిల్లాల్లో వర్షాభావం, వరద ముంపు, సీజనల్ వ్యాధులు, ఎరువుల సరఫరా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రేషన్ కార్డుల పంపిణీ, వనమహోత్సవ కార్యక్రమం, విద్యారంగ అభివృద్ధి తదితర అంశాలపై సమగ్రంగా చర్చించబడింది. భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఖమ్మం కలెక్టర్ అనుదీప్ దుర్శెట్టి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా మంత్రులకు జిల్లాల ప్రస్తుత పరిస్థితులపై వివరాలు ఇచ్చారు.



**ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క:**

భారీ వర్షాలు, వరదలను ఎదుర్కొనేందుకు యాక్షన్ ప్లాన్ తో అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ఇందిరా సౌర జలవికాసం పథకం కింద ఈ రైతులకు సోలార్ పంపులు, డ్రిప్, స్ప్రింక్లర్లు, ఉద్యానపంటల సాగుకు ఉచితంగా సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. మూడు సంవత్సరాల్లో రూ.12,600 కోట్లు ఖర్చు చేసే ఈ పథకం ద్వారా గిరిజన రైతుల అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రతి జిల్లాలో మహిళా సంఘాల ద్వారా చేపల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు 25 ఎకరాల స్థలంలో నిర్మించాలని, ఈ పాఠశాలలు ఇతర విద్యా సంస్థలకు ఆదర్శంగా ఉండేలా అభివృద్ధి చేయాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై వర్షాకాలంలో ప్రత్యేక దృష్టి అవసరమని, వైద్య పరీక్షలు నిరంతరం నిర్వహించాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా పేదల సంక్షేమానికి, పేదలను ఆర్థికంగా అభివృద్ధి పరచడానికే మహాలక్ష్మి పథకం, 500 కే గ్యాస్ బండ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం కింద ఇప్పటివరకు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు మహిళలు చేశారన్నారు. భారతదేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేశామన్నారు. దీనికిగాను ప్రతి సోమవారం వారం నిధులు విడుదల చేస్తున్నామన్నారు. మహిళలను వ్యాపారవేత్తలుగా చేయడానికి గాను బ్యాంకు లింకేజీ ద్వారా లక్ష కోట్ల రూపాయలు రుణాలు మంజూరు చేసే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. చేపపిల్లల పంపిణిలో ఈ సంవత్సరం ప్రయోగాత్మకంగా మహిళా సంఘాల ద్వారా చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాలు స్థాపించడం ద్వారా వారిని అభివృద్ధి చెందే విధంగా చర్యలు చేపట్టామన్నారు.






**ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి మంత్రి వాకాటి శ్రీహరి:**

ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు కలసి పని చేయాలని అన్నారు. వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలని, రైతుల సమస్యలపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని, యూరియా తక్కువ ఉన్నట్టు తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని పేర్కొన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు విద్యాభివృద్ధికి మలుపుతిప్పే కార్యక్రమమని అభివర్ణించారు. ఆగస్టు రెండో వారంలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపడతామన్నారు. గత ప్రభుత్వం కంటే ఎక్కువ జాగ్రత్తలు పాటిస్తూ ప్రస్తుతం110 ఎంఎం చేప పిల్లలు పంపిణీ చేయడంతో పాటుగా, కౌంటింగ్ ప్రకారం అంద జేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చెరువు గట్ల పైన చెరువు సామర్థ్యం, ఎన్ని చేప పిల్లలు పెంపకం చేపడుతున్నాం, వాటి యొక్క ఉత్పత్తి ఎక్కడ నుంచి మరియు వాటి ఖర్చు తదితర పూర్తి వివరాలు సంబంధించిన బోర్డులు ఏర్పాటు చేయడం జరుగు తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు తో పాటు ప్రతి ఒక్క ఇంటి ఆవరణంలో ఐదు మొక్కలను నాటే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.







**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు:**

రాష్ట్రంలోని ఉమ్మడి ఖమ్మం జిల్లాను అభివృద్ధి మోడల్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. గత పాలనలో అభివృద్ధి కార్యక్రమాలు లేవన్న ఆయన, ఈ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా యూరియా సరఫరా చేయడంపై కట్టుబడి ఉందన్నారు. వరదలు, వర్షాలకు సంబంధించి అన్ని ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. జిల్లాలో సరిపడినంత యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు.

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..**

అధికారులు ప్రజా సంక్షేమ ప్రభుత్వ లక్ష్యాన్ని ముందుంచుకొని పనిచేయాలని అన్నారు. వన మహోత్సవంలో భాగంగా నాటిన ప్రతి మొక్క సంరక్షణ చేపట్టాలన్నారు. రెవెన్యూ శాఖలో చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆగస్టు 15 నాటికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేసుకుని పంపిణీ చేయు విధంగా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆగస్టు నెలలో శ్రావణమాసం సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు జరిగేటట్లు తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుకను సరఫరా చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ప్రతివారం ఇందిరమ్మ ఇండ్లకు నిధులు మంజూరు చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని పేదవారి సంక్షేమం కోసం రూపొందించిన పథకం అన్నారు. దీనిని ప్రజల్లోకి తీసుకోవలసిన బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధుల పైన ఉందన్నారు. పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖ పరిధిలోని పెండింగ్ లో ఉన్న అన్ని పనులను త్వరితగతను పూర్తి చేయాలన్నారు. రహదారుల వెంట ఏర్పడిన గుంటలను పూడ్చాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. వర్షాకాలం నీరు కలుషితమయ్యే అవకాశం ఉందని, అలా జరగకుండా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని జాగ్రత్తలు.తీసుకోవాలన్నారు.ఆస్పత్రులు, వసతి గృహాలు పర్యవేక్షించడానికి ప్రతి నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించి, ప్రతి నెల ఒక ప్రణాళిక ద్వారా ఆసుపత్రులు వసతి గృహాలు పరిశీలించి నివేదికలు అందచేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్, ఎస్పి రోహిత్ రాజు, ఎంపీలు రామసహాయం రఘురామ రెడ్డి, పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, జారే ఆదినారాయణ, రామదాసు నాయక్, మట్టా రాగమయి, అటవీ శాఖ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య, టి జి ఐ డి సి చైర్మన్ మువ్వ విజయ్ బాబు, జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.





# ఎస్సీ గురుకుల స్పాట్ అడ్మిషన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

## డిప్యూటీ సీఎం పిఏ కృష్ణసాగరపు రాజేష్



**చింతకాని, నవభూమి, జూలై 27:** ఈనెల 31న ఖమ్మం నగరంలో జరిగే ఎస్సీ గురుకుల స్పాట్ అడ్మిషన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ సీఎం, రాష్ట్ర ఆర్థిక ,విద్యుత్, ప్రణాళిక శాఖ మాత్యులు భట్టి విక్రమార్క పిఏ కృష్ణ సాగరపురాజేష్ విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సూచనల మేరకు దళిత విద్యార్థులు గురుకుల లో చదువుకునేలా ప్రత్యేకంగా స్పాట్ అడ్మిషన్ కార్యక్రమాన్ని ఖమ్మంలో నిర్వహించి దళిత విద్యార్థులకు గురుకులంలో చదువుకునే అవకాశం కల్పిస్తున్నారని తెలియజేశారు. ఆరో తరగతి నుండి ఇంటర్ వరకు స్పాట్ అడ్మిషన్లు దళిత విద్యార్థులకు కురుకుల్లో చదువుకునే అవకాశం ఉన్న నేపథ్యంలో స్పాట్ అడ్మిషన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు సోషల్ వెల్ఫేర్ జోనల్ ఆఫీసర్ స్వరూప రాణిని సంప్రదించాలని తెలియజేశారు.

# నూతన అంగనవాడి భవనం శంకుస్థాపన



**తల్లాడ, నవభూమి, జూలై 27:** తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో నూతన అంగనవాడి భవనాన్ని శంకుస్థాపన చేసిన సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధిలో ఎంతో ముందుకు దూసుకుపోతుందని తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరికీ అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయని రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలందరూ మద్దతు ఇచ్చి కాంగ్రెస్ అభ్యర్థుల్ని గెలిపించుకోవాలని ప్రజలందరికీ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నత అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దగ్గుల మహితా రెడ్డి అన్నప్రాసన వేడుక



**తల్లాడ, నవభూమిజూలై 27:** తల్లాడ పట్టణ వాస్తవ్యులు దగ్గుల ఉమేష్ రెడ్డి సింధు ల కుమార్తె దగ్గుల మహితా రెడ్డికి అన్న ప్రశ్న వేడుక తల్లాడ లో వారి స్వగృహం నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, మరియు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి, హాజరై చిన్నారిని దీవించారు ఈ కార్యక్రమంలో విలేకరులు దుగ్గిదేవ అజయ్ కుమార్, గుడిపల్లి నారాయణ తోటి విలేకరులు వారితోపాటు%ంఎ%. జమాల్ , ఇశ్నేపల్లి వెంకటేశ్వర్లు, బుచ్చిబాబు తదితరులు పాల్గొనడం జరిగింది.

# త్రైత సిద్ధాంత భగవద్గీత, కృష్ణాష్టమి ఊరేగింపు విశిష్టతపై ప్రచారం







**తిరుమలాయపాలెం నవభూమి జూలై 27-** త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి దివ్య ఆశీస్సులతో ఈరోజు "త్రైతసిద్ధాంత ప్రబోధసేవాసమితి ఇందూజ్ఞానవేదిక ఖమ్మం కమిటీ – గుండె పూడి కమిటీ" ల ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా, తిరుమలాయపాలెం మండలం లోని పిండి ప్రోలు గ్రామంలో త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథముల ఇందూ ధర్మ ప్రచారము నిర్వహించడం జరిగినది.

శ్రీకృష్ణ భగవానుడి కి మాత్రమే ఊరేగింపు చేయాలి:– దేవుడే అవతరించి ఒక మనిషిగా జన్మిస్తే ఆయనను భగవంతుడు అని అంటాము... అలాంటి భగవంతుడే శ్రీకృష్ణుడు, ఆయనను మాత్రమే అందరూ దైవం గా గుర్తించాలి అని ఊరి లోని వారందరికీ ఎరుక పరచుటకు ఈ ఊరు ఎరిగింపు (ఊరేగింపు) కార్యక్రమం చేయడం జరుగుతుంది అని, పూర్వం శ్రీ కృష్ణాష్టమి 11 రోజుల పాటు చేసేవారు చివరిగా చవితి రోజున ఊరేగింపు చేసి ముగించేవారు. అని ప్రబోధ సేవా సమితి సభ్యులు తెలిపారు. (శ్రీ కృష్ణ పరమాత్మ ఊరేగింపు చేసిన గ్రామంలో ప్రకృతి వైపరీత్యాలు, రోగ బాధలు ప్రజలకు ఉండవు అని పూర్వం పెద్దలనెడివారు.)

ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం–ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక– ఖమ్మం కమిటీ, గుండె పూడి కమిటీ ల అధ్యక్షులు, సభ్యులు సత్యం గారు, కుమార్ విజయ, సుజాత, ఉమేష్, అరుణ్, ఉమేష్, చెన్న సుజాత, సులోచన, శివ, ఉష, రోహిత, సాయి శంకర్, శైలజ, ఉపేంద్ర లు పాల్గొన్నారు.

# సెలవు రోజు కూడా రైతు సేవలో పిండిప్రోలు సొసైటీ సిబ్బంది







**తిరుమలాయపాలెం నవభూమి జూలై 27-** ఉద్యోగులు సెలవు రోజు వస్తే కుటుంబ సభ్యులతోనూ లేదా సొంత పనులకు సమయం కేటాయించి ఉండే ఈ రోజుల్లో పిండిపోలు సొసైటీ లో పనిచేసే సిబ్బంది వర్షాలు పడుతుండడంతో రైతులకు ఏ ఇబ్బంది రాకుండా చూడాలనే దృఢ సంకల్పంతో ఆదివారం ఉదయం నుండి సొసైటీ కార్యాలయం తెరచి రైతులకు ఉదయం నుండి సాయంత్రం వరకు ఎరువులను విక్రయించారు దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు గత కొద్ది రోజులుగా వర్షాలు రాక పత్తి చేలకు అడుగు మందు వేయకపోవడంతో రైతులు ఆందోళనలో ఉండగా ఇటీవల తుఫాను కారణంగా గత నాలుగు రోజుల నుండి విస్తారంగా వర్షాలు పడటంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు సరైన ఎరువులు దొరికే సొసైటీ కార్యాలయంలో ఆదివారం సిబ్బంది వస్తారో రారో అన్న అనుమానం ఉన్న రైతులకు సిబ్బంది వచ్చి రైతులకు ఎరువులు అందజేయడంతో ఎక్కువ మంది రైతులు సొసైటీ లో ఎరువులు కొనుగోలు చేశారు .యూరియా అందరికీ సరిపడా ఉండడంతో ఎటువంటి ఇబ్బంది రాకుండా సొసైటీ కార్యదర్శి రైతు పాస్ బుక్కులు ఆధార్ కార్డులు తీసుకొని రిజిస్టర్ లో రైతు పేరు పాస్బుక్ నెంబరు నమోదు చేసుకొని రైతులకు వారి భూములను బట్టి ఎరువుల బస్తాలను విక్రయించారు. జల్లెపల్లి పిండిప్రోలు తిరుమలాయపాలెం బీరోలు సొసైటీలలో ఎరువులు రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అందజేస్తున్నారని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు యూరియా రైతులకు ఇబ్బంది లేకుండా దొరుకుతుందని సొసైటీలలో మాత్రమే యూరియా దొరకడంతో రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఆయా గ్రామాల్లో ఉన్న సొసైటీలలో ఎరువులు కొనుగోలు చేస్తున్నారు ప్రతిరోజు మండల వ్యవసాయ అధికారి ఎన్ సీతారా0రెడ్డి తనిఖీలు నిర్వహిస్తూ డీలర్లను తగిన సూచనలు సలహాలు ఇస్తూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నారని రైతులు పేర్కొన్నారు

# సృష్టిలో తల్లిదండ్రులను మించిన దైవం లేదు

## ■ ఫ్రెండ్స్ సంస్థ కన్వీనర్ రామస్వామి యాదవ్

**శేరిలింగంపల్లి ప్రతినిధి–నవభూమి, జూలై 27:** సృష్టిలో తల్లిదండ్రులను మించిన దైవం లేదని, వారిని కంటికి రెప్పలా కాపాడుకోవాలని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ అన్నారు. "జాతీయ తల్లిదండ్రుల దినోత్సవం"ను పురస్కరించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మియాపూర్ లోని గ్రేస్ అనాధాశ్రమంలో ఆదివారం వృద్ధులకు అల్పాహారం అందచేశారు. ఈ సందర్భంగా సంస్థ కన్వీనర్ టి.రామస్వామి యాదవ్ మాట్లాడుతూ సృష్టిలో తల్లిదండ్రులను మించిన దైవం లేదని, అనాదిగా ఈ సమాజంలో తల్లి, తండ్రి, గురువులను దైవం అని అంటారని అన్నారు. ఈ సృష్టిలో తల్లిదండ్రులను మించిన దైవం లేదని మొదటగా సమాజానికి తెలియజేసినవాడు గణాధిపతి అయిన వినాయకుడు అని పేర్కొన్నారు. తల్లిదండ్రులు నిస్వార్ధపరులని, జన్మనిచ్చిన తల్లిదండ్రులను వృద్ధాప్యంలో కంటికి రెప్పలా కాపాడాల్సింది పోయి స్వార్థ చింతనతో నిర్లక్ష్యానికి గురిచేసి అనాధాశ్రమాల పాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వార్థ చింతనను విడనాడి, తల్లిదండ్రులను అక్కున చేర్చుకోవడమే కాకుండా కడదాకా వారికి సపర్యలు చేసే బాధ్యత పుత్ర పౌత్రుల మీద ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు శ్రీనివాస్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామ కృష్ణ, పాలం శ్రీను, మల్లేశ్వర రావు, బాలరాజు, కౌండిన్యశ్రీ నందూరి వెంకటేశ్వరరాజు, తదితరులు పాల్గొన్నారు.


## తెలుగు విశ్వవిద్యాలయ పుస్తక ముద్రణకు, ప్రభాకరాచార్యుల రచన ఎంపిక



**అశ్వారావుపేట రూరల్ జూలై 26 నవభూమి:** సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం వారు నిర్వహిస్తున్న పుస్తక ముద్రణకు అశ్వారావుపేటకు చెందిన సాహితీవేత్త సినారె పురస్కార గ్రహీత విశ్వకర్మ లెజండరీ సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు రాసిన పుస్తకం ఎంపిక అయింది. వివిధ పత్రికల్లో ముద్రించబడిన పరిశోధనావ్యాసాలు, సెమినార్లలో సమర్పించిన పరిశోధనా పత్రాలను ప్రభాత సుమాలు పేరుతో గ్రంథంగా ముద్రించుటకు గాను విశ్వవిద్యాలయం ఎంపిక చేసింది. ఈ మేరకు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ నుండి ప్రభాకరాచార్యులకు లేఖ అందింది. గతంలో ఈ రచయిత వ్రాసిన అద్దం తిరిగిన ఆదర్శాలు గ్రంథాన్ని ముద్రించగా తాజాగా ప్రభాత సుమాలు తెలుగు విశ్వవిద్యాలయం ఆర్థిక సహకారంతో ముద్రించుట ఎంతో సంతోషాన్ని కలిగించిందని రచయిత అంటున్నారు. నవంబర్ లోపుగా ఈ గ్రంథం పాఠకులకు అందుబాటులోకి రానున్నది. తన రచనను ఎంపిక చేసిన విశ్వవిద్యాలయం జ్యూరీ కమిటికి ప్రభాకరాచార్యులు ధన్యవాదాలు తెలిపారు.

## క్రీ.శే.లు జక్కంపూడి కృష్ణమూర్తి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే మట్టా రాగమయి





**తల్లాడ, నవభూమి, జూలై 27:** తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో సీనియర్ నాయకులు తుమ్మల ముఖ్య అనుచరులు క్రీస్తు శేషులు జక్కంపూడి కృష్ణమూర్తి ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన శ్రీ తుమ్మల నాగేశ్వరరావు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు, సత్తుపల్లి శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులుదయానంద్, ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ తను ఎన్నికల్లో పోటీ చేసే సమయంలో జక్కపొడి కృష్ణమూర్తి ప్రజలను మమేకం చేయటంలో తనదైన శైలిలో తన విజయానికి ఎంతో కృషి చేశారని. తన అనారోగ్యంగా ఉన్నప్పుడు వచ్చి కలిసి ఓదార్చే టైంలో నాకు ఏం కాదు మీ గెలుపే నాకు చాలా బలాన్ని చేకూర్చిందని అన్నారని ఆమె ఈ సందర్భంగా ప్రస్తావించడం జరిగింది. మంత్రివర్యులు మాట్లాడుతూ నాకు ఒక మంచి మిత్రుడు నా శ్రేయోభిలాషినీ కోల్పోయానని ఆయన తన బాధను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాప సుధాకర్, తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు, బిల్లుపాడు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు జక్కంపూడి కుటుంబ సభ్యులు, మహిళా యూత్%చీూఖ×% నాయకులు, కొత్తూరు గ్రామ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సంఘాన్ని బలోపేతం చేసుకుందాం

- టీయూడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావు
- ఖమ్మం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో వారిరువురికి ఘనసన్మానం







**ఖమ్మం రూరల్, నవభూమి, జూలై27:** జర్నలిస్టుల హక్కుల సాధనకై టీయూడబ్ల్యూజే(ఐజేయు) సంఘాన్ని మరింత బలోపేతం చేసుకుందామని ఆ సంఘం జిల్లా నూతన అధ్యక్ష కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావు అన్నారు. ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డు లో గల సిపిఐ కార్యాలయంలో వారిరువుకి టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఖమ్మం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. తొలుత జర్నలిస్టులు బొకేలు, శాలులవులతో సత్కరించి స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ పెరుమాళ్ళపల్లి రమేష్ బాబు (నవభూమి) అధ్యక్షతన నిర్వహించిన సభలో వారు మాట్లాడారు...ఐజేయు యూనియన్ కి ఖమ్మం రూరల్ మండలం ఎంతో బలమైన కేంద్రంగా పేర్కొన్నారు. ఈ యూనియన్ ను మరింత బలోపేతం చేసేందుకు కంకణబద్ధులవ్వాలని, అలాగే యూనియన్ విస్తరణకు కృషి చేయాలని సంఘం జర్నలిస్టులకు తెలిపారు. జిల్లా కమిటీ నుంచి తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. తమను ఆహ్వానించి సన్మానం చేసిన ఖమ్మం రూరల్ మండల కమిటీకి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఎన్. రంగారావు(మన తెలంగాణ), బి. అశోక్ (ప్రజాపక్షం), ఎం. లక్ష్మణ్(నమస్తే తెలంగాణ), కె .రఘురాం(విశాలాంధ్ర), స్వరూప్ (సూర్య), సురేష్ (పోలీస్ నిఘా), బి. కృష్ణ( విశాలాంధ్ర), బి. రాధాకృష్ణ(ఫాస్ట్ న్యూస్) పాల్గొన్నారు.

# కామేపల్లిలో ఘనంగా ఫాదర్ ప్రవీణ్ జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన క్రైస్తవ సోదరులు
- ఆర్‌సియం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు



**కామేపల్లి,నవభూమి,జూలై 27 :** కామేపల్లి ఆర్.సి.యం చర్చిలో కారేపల్లి విచారణ గురువులు రెవ.ఫాదర్ జి.ప్రవీణ్ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వ హించారు.ప్రార్థన కార్యక్రమం అనంతరం పంతులు శీలపాక వీరభద్రం సారథ్యంలో క్రైస్తవ సోదరులు ఫాదర్ ప్రవీణ్ జన్మదిన వేడుకలను పండుగ వాతావరణం లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఫాదర్ చేతుల మీదుగా చిన్నారులు,సంఘస్తు లు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఫాదర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చర్చి పంతు లు శీలపాక వీరభద్రం,సంఘస్తులు చిప్పలపల్లి పుల్లయ్య,శీలపాక శేషయ్య,చిలుముల ఆనందరావు,చిలుముల శిలువ రాజు,బుట్టి ప్రభాకర్,శీలపాక మహేష్, చిలుముల రమేష్,ఉపేంద్రమ్మ,రీనా, మాగంటి నాగమణి, కురం రాంబాయమ్మ, దొడ్డిగర్ల ఆరోగ్యం, శీలపాక మాధవి, సునీత, చిప్పలపల్లి నాగలక్ష్మి,చిప్పలపల్లి స్వ రూప, చిప్పలపల్లి ఏసు పాదం, శీలపాక కురపమ్మ, చిలుముల వీరమ్మ, సురేష్, మాగంటి బిక్షం, అచ్చమ్మ, సైదమ్మ, మేదర లక్ష్మి, సుజాత ,చిలుముల భాగ్యమ్మ, నాగమ్మ, శీలపాక సత్యవతి తదితరులు పాల్గొని ఫాదర్ ప్రవీణ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు

# పెద్దమ్మ తల్లిని అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు







**పాల్వంచ టౌన్ జూలై 27 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశవాపురం- జగన్నాధపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి) లో ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండి పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండే కాక ఇతర జిల్లాల నుండి భక్తులు అత్యధిక సంఖ్యలో విచ్చేసినారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. మరియు అన్నప్రా శనలు, వాహన పూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడి బియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకుని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదములనుస్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, దేవస్థాన పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, పెండ్లి రాంరెడ్డి, చెవుగాని పాపారావు, సందుపట్ల రమ్య, చెరుకూరి శేఖర్ బాబు దేవస్థాన సిబ్బంది, పర్యవేక్షించారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటిన విద్యార్థులు



**తిరుమలాయపాలెం నవభూమి జూలై 26-** తెలంగాణ సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శనివారం కోదాడ క్రాస్ రోడ్డు వద్దగల కళాశాలలో ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు కళాశాల ఆవరణంలో గుంతలు తీసి పర్యావరణాన్ని కాపాడాలని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మొక్కల పెంపకాన్ని చేపట్టారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థినుల నుద్దేశించి మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లని నాటాలి ప్రతి చోటనే పిలుపునిచ్చారు పచ్చని చెట్ల ద్వారా ఆక్సిజన్ ప్రాణవాయువు అందిస్తుందని వివరించారు ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు

## నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న నరేష్ రెడ్డి





**తిరుమలాయపాలెం నవభూమి జూలై 27-** మండల పరిధిలోని ఏలువారిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నంద్యాల శ్యాంసుందర్ రెడ్డి గారి కుమార్తె నిశ్చితార్థ వేడుక సుబ్లేడు క్రాస్ రోడ్ లోని ధనలక్ష్మి గార్డెన్ లో అంగరంగ వైభవంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి హాజరయ్యారు నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్ బోడమంగీలాల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఉన్నం రాజశేఖర్ మాజీ ఎంపీటీసీ గుగ్గిళ్ళ అంబేద్కర్ పాల్గొన్నారు

## బాల్య మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**గార్ల, నవభూమి, జులై 27:** గార్ల మండలం సీతంపేట గ్రామం లో ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందిన ఆటో డ్రైవర్ తాటి వెంకటేష్ కుటుంబానికి బాల్య మిత్రులు, సమత స్కూల్ యాజమాన్యం కలిసి 63 వేల 500 రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందించారు. వెంకటేష్ కుటుంబ పోషణ, కుమారుడు సంరక్షణార్థం 2006-07 విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యాభ్యాసం పూర్తి చేసిన బాల్య మిత్రులు కలిసి ఈ ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రున్వాల్ వీరన్న, మూడు ఇందిరా, మాలోతు నరేష్, మాలోతు శివ, మోకాళ్ళ రాం చంద్రు, జబ్బా వీరస్వామి, పగిళ్ళ ఉపేందర్, పెండకట్ల జనార్దన్, గట్టు నరేందర్, మోకాళ్ళ వీరభద్రం, కబ్బాకుల భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు



# అతిగా యూరియా వాడితే అనర్థమే

- పచ్చి రొట్ట పంటలతో రైతులకు లాభాలు
- సేంద్రియ ఎరువులను వాడండి
- రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించండి
- క్షేత్ర ప్రదర్శన ద్వారా రైతులకు అవగాహన కల్పించిన కామేపల్లి ఏవో బి.తారా దేవి




**కామేపల్లి, నవభూమి, జూలై 27 :** అతిగా యూరియా వాడకం వలన ప్రయోజనం శూన్యమని మండల వ్యవసా య అధికారి బి.తారా దేవి తెలిపారు. కొండాయిగూడెం రెవిన్యూ లో ఆదివారం క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు.ఈ మేరకు రైతులకు అవగాహన కల్పించారు.యూరియా వాడ కం పై రైతులకు పలు సలహా లు,సూచనలు చేశారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించే లక్ష్యంగా ముఖ్యంగా నత్రజని సంబంధ ఎరువు యూరియా వాడకం తగ్గించే దిశగా పచ్చిరొట్ట పంటల సాగు,వాటిని కలియ దున్నడం వల్ల కలిగే లాభాలపై క్షేత్రస్థా యిలో రైతులకు విస్తృతంగా వ్యవసాయ శాఖ ద్వారా అవ గాహన కల్పించారు.సీజన్ ముందుగానే పచ్చిరొట్ట విత్త నాలు జీలుగు,జనుములు విత్తనాలను 50 శాతం సబ్సి డీపై రైతులకు అందించడం జరిగిందని కామేపల్లి మండల వ్యాప్తంగా 276.30 క్వింటాళ్ల జీలుగ విత్తనాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు .మోతాదుకు మించి ఎక్కువ యూరియాను వాడడం వల్ల రైతులకు పంటల దిగుబడి పెరుగుతుందని అపోహ పడు తున్న నేపథ్యంలో రైతులకు తక్కువ మోతాదులో యూరి యా వాడాల్సిందిగా వ్యవసా య శాఖ ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించడం జరిగిం ది.కొండాయిగూడెం గ్రామంలో లకావత్ రాములు జనము విత్తనం వేసిన క్షేత్రాన్ని సంద ర్శించడం జరిగింది.జీలుగా, జనములు వంటి పచ్చిరొట్ట పంటల వల్ల రైతులకు అనేక లాభాలు ఉన్నాయని ముఖ్యం గా భూసారం పెంపుదల,సేంద్రి య కర్బన పదార్థం పెంపు, సూక్ష్మజీవుల అభివృద్ధి ,సూక్ష్మ పోషకాల లభ్యత ,నేల గుల్లబారటం కలుపు మొక్కల నివారణ, రసాయన ఎరువుల ఖర్చు తగ్గింపు,నీటి నిలుపుద ల శక్తి పెంపొందించడం,యూ రియా వాడకం 25 నుంచి 30% వరకు తగ్గింపు, చౌడు భూముల పునరుద్ధరణ ,వంటి ఎన్నో లాభాలు ఉన్నాయని వివరించారు.జీలుగు పంటను 40 రోజులపాటు పెంచి పూత రాకముందే నేలలో కలియ దున్ని నట్లయితే దాదాపుగా 8 నుంచి 12 టన్నుల జీవపదార్థం నేలలోకి చొప్పించడం ద్వారా నేలలో సమూల మార్పులు జరుగుతాయని,సూక్ష్మజీవు లకు వానపాములకు అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుందని ,సేంద్రియ కర్బన పదార్థం పెరగడం వల్ల వేసిన పోషకాలు అతి సులు వుగా మొక్కల వేర్ల ద్వారా అందడం జరుగుతుందని తెలిపారు.ఎరువుల వినియోగ సామర్థ్యం పెరుగుతుందని, జీలుగా పప్పు జాతి పంట కాబట్టి ఇది గాలిలోని నత్రజనిని స్వీకరించి వేరు బుడిపెల ద్వారా నత్రజనినీ స్థిరీకరించడం ద్వారా రైతులు వాడాల్సిన యూరియాలో 25 నుంచి 30% తగ్గించుకోవడం ద్వారా రైతుల పెట్టుబడి ఖర్చులను తగ్గించుకోవచ్చని, అదే విధంగా యూరియా మోతాదును తగ్గించడం ద్వారా మొక్కలలో చీడపీడల సమస్య తక్కువగా ఉంటుందని అన్నారు.అదే విధంగా పప్పు జాతి పంటలకు వేగంగా పెరిగే లక్షణం ఉండటం వల్ల పంటలలో వచ్చే కలుపు మొక్కలకు కంటే వేగంగా పెరిగి కలుపు మొక్కల పెరుగుదలను పరోక్షంగా నియంత్రిస్తుందని,వరి గడ్డి జాతికి చెందిన మొక్క, జీలుగా పప్పు జాతి మొక్క ,గడ్డి జాతి మొక్క నుండి పప్పు జాతి మొక్కలకు పంటల మార్పిడి చేయడం ద్వారా చీడపీడల వృద్ధి తగ్గించే అవకాశం ఉందని రైతులు పచ్చి రొట్ట పంట వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని వీటిని కలియ దున్నడం వలన అనేక దీర్ఘకాలిక ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు లకావత్ ప్రసాద్,లకావత్ శాంతి,వాంకుడోత్ మహేష్, జగదీష్,గాడిపల్లి శ్రీనివాసు పాల్గొన్నారు.

# అజ్మీర తండలో డెంగు పాజిటివ్ కేసు నమోదు

- స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ సుబ్బారావు రాక
- అజ్మీరా తండాలో పర్యటించి పలు సూచనలు చేసిన ప్రత్యేక అధికారి

**తిరుమలాయపాలెం నవభూమి జూలై 27-** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తిరుమలయ పాలెం పరిధిలో గల అజ్మీర తండా గ్రామము పాతర్లపాడు సబ్ సెంటర్ నందు ఆదివారం డెంగు పాజిటివ్ కేసు రావడంతో డాక్టర్ అవినాష్ ఆధ్వర్యంలో రాపిడ్ రెస్పాన్స్ టీం సభ్యులు ,పాతర్లపాడు సబ్ సెంటర్ సిబ్బంది మరియు పంచాయతీ సిబ్బంది అందరూ కలిసి అజ్మీర తండాను డ్రై డే ఆక్టివిటీస్ మరియు ఆంటీ లార్వాల , మస్కిటో ఆపరేషన్ , స్ప్రేయింగ్, స్ప్రేయింగ్, ఆయిల్ బాల్స్ 25 పాత బావి లో వేయడం జరిగినది మరియు హెల్త్ క్యాంప్ పెట్టడం జరిగినది ఈ కార్యక్రమంలో జిల్లా నుంచి స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ సుబ్బారావు వచ్చి పర్యవేక్షించడం జరిగినది మరియు ముఖ్య సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది. జ్వరాలు రాకుండా డ్రైడేను మరియు హై రిస్క్ ఏరియాలను ప్రత్యేక ప్రణాళికతో పకడ్బందీ గా అమలు చేయాలని సూచించారు.









## ఎరువులను పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తప్పవు

### మండల వ్యవసాయ అధికారి సీతారాం రెడ్డి





**తిరుమలాయపాలెం నవభూమి జూలై 26-** తిరుమలయపాలెం మండలంలో ఏ షాపులో నుండైనా ఎరువులు పక్కదారి పట్టించినట్లయితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి ఎన్ సీతారామరెడ్డి అన్నారు శనివారం మండల పరిధిలోని పిండిప్రోలు జల్లెపల్లి సొసైటీ కార్యాలయాల్లో ఎరువుల ను తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టాకు గ్రౌండ్ లెవెల్స్ సక్రమంగానే ఉన్నాయని ఆయన నిర్ధారించారు సొసైటీలలో రైతులకు యూరియా కొరతలేదని తెలిపారు ఏ రైతు కూడా అధైర్య పడవద్దని సూచించారు మండలంలో ప్రతి షాపులో ప్రతిరోజు తనిఖీలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు యూరియా మధ్య దళారులకు అమ్ముతున్నట్లు వచ్చిన వార్తల్లో ఎటువంటి నిజం లేదని ఆయన తెలిపారు ప్రతి షాపులో ప్రతి రైతుకు పాస్బుక్ ఆధారంగా యూరియాను అందజేస్తున్నారని తన తనిఖీలు తాను గుర్తించినట్లు వివరించారు రైతులు కూడా దశలవారీగా యూరియాను అవసరాన్ని బట్టి కొనుగోలు చేసుకోవాలని సూచించారు

## వానర మూకతో ఆందోళన చెందుతున్న ప్రజలు




**గార్ల, నవభూమి, జులై 27:** వానర మూక సంచారం, వికిలి చేష్టలతో గార్ల మండలం పరిధిలోని అయా గ్రామాలకు చెందిన ప్రజలు, రైతులు ఆందోళన చెందుతున్నారు. రేయింబవళ్ళు సంచరించడం తో పాటు ఇండ్ల లోకి దూరడం, అందిన వస్తువులను తీసుకొని వెళ్ళాడు, గద్దించే వారిపై ఎగబడి దాడులు చెయడం తో ఏమి చెయ్యలేని నిస్సహాయ స్థితిలో ప్రజలున్నారు. ఏపుగా పెరిగిన పంట పొలాల్లో దూరి పంటంతా వికిలి చేష్టలతో తొక్కి చేస్తుండటంతో తమకు కోతుల వల్ల భారీగా నష్టం వాటిల్లుతుందని రైతులు వాపోతున్నారు. కోతుల దాడి లో గాయపడి ఆసుపత్రిల పాలైన సంఘటనలు మండలంలో అనేక మంది ఉన్నారు. వీటిని నివారించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని పలుమార్లు మండల వాసులు జిల్లా, మండల అధికారులకు విజ్ఞప్తి చేసిన ఫలితం లేకుండా పోయింది. మండలం లో కోతుల బెడద నివారించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, ఇందుకై జిల్లా, మండల, పంచాయతీ అధికారుల ఆదేశాలు జారీ చేయాలని గార్లకు చెందిన కందునూరి ఈశ్వర లింగం భారత రాష్ట్రపతి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి పోస్టుల ద్వారా వినతి పత్రాలను పంపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వానర మూకను తుదముట్టించేందుకు ఖచ్చితమైన నిర్ణయం తీసుకోవాలని మండల వాసులు కోరుతున్నారు.

## పాత పాల్వంచ మైసమ్మ తల్లి దేవాలయంలో

# ఘనంగా శ్రావణ మాస బోనాలు





**పాల్వంచ టౌన్ జూలై 27 నవభూమి ప్రతినిధి:** పాత పాల్వంచ గడియకట్ట లోని పేరొందిన మైసమ్మ తల్లి దేవాలయంలో శ్రావణ మాసము, మొదటి ఆదివారం బోనాలు ఘనంగా జరిపారు. ఉదయం నుండే ఆలయ పూజారి పురాణం పవన్ కుమార్ శాస్త్రి ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సతీమణి విమలా దేవి దంపతులు పూజలు చేశారు. పాత పాల్వంచ దేవాలయాల నుండి అమ్మవారికి చీరె, సారె మైసమ్మ తల్లి బోనాలు సందర్భంగా పాతపాల్వంచలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం, షిర్డీ సాయి బాబా దేవాలయాల నుండి పూజారులు కందాల ఆనంద కుమారాచార్యులు, దినకరశాస్త్రి, సతీష్ కుమార్ ల ఆధ్వర్యంలో అమ్మ వారికి చీరె,సారె సమర్పించారు. పల్లకి మోసి బోనమెత్తిన కొత్వాల శ్రావణమాసపు బోనాల సందర్భంగా పాత పాల్వంచ మహిళలతో కలిసి డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అమ్మవారి పల్లకి మోసారు. బోనమెత్తుకుని అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ క్రాంతి మురారి, మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, కమిటీ సభ్యులు వంగా రమేష్, మసనం శరత్, కోసూరి కిరణ్ కుమార్, రౌతు మల్లేష్, కరుకుల సతీష్, గడదాసి వెంకటేష్, ముత్యాల కోటేశ్వరరావు, అగ్నిమండల భాస్కర్, బర్ల పాపారావు, గుగులోత్ మంగ్యానాయక్, పాశం నాసరయ్య, బొందిల శేషగిరి రావు, ఎనగందులసాంబయ్య, కిలారి భవానీశంకర్, బట్టు లింగయ్య, నర్శిరెడ్డి, శంకర్ రెడ్డి, మణికంఠ, భాగం రాంబాయమ్మ, లక్ష్మణ్, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పైడిపల్లి మహేష్, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, చిన్నపందు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రులను సత్కరించిన కొత్వాల





**పాల్వంచ జులై 27 నవభూమి ప్రతినిది:** పాల్వంచ కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లా సమీక్షా సమావేశానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇంచార్జ్ మంత్రి వాగాటి శ్రీహరి లు హాజరయ్యారు. పాల్వంచకు వచ్చిన మంత్రులకు రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు నాయకత్వంలో మంత్రులకు స్వాగతం పలికారు. మంత్రులను శాలువ, బొకేలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడా స్టాల్స్ ను కొత్వాల పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, నాయకులు వై వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారి, పైడిపల్లి మహేష్, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, మాలోత్ కోటి నాయక్, చింతా నాగరాజు,వాసుమల్ల సుందర్రావు, డిష్ నాగేశ్వరరావు, సామ వెంకటరెడ్డి, ధారా చిరంజీవి, పాకాలపాటి రోశయ్య చౌదరి, బండి నాగరాజు, ధర్మసోత్ ఉపేందర్ నాయక్, పిట్టల రామారావు, ఇజ్జగాని రవి గౌడ్, సాంబయ్య, జీవీ రత్నం, అరుణ రెడ్డి, ఎం భవాని, రఫీ తదితరులు పాల్గొన్నారు

# బాదం మొక్కలు నాటిన డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్



**ఎటపాక (భద్రాచలం) జూలై 27 నవభూమి ప్రతినిధి:** ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామపంచాయతీ పరిధిలో ఎంపీటీసీ.సర్పంచ్ సహకారంతో పురుషోత్తపట్నం రహదారి ఇరువైపులా 50 బాదం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ మొక్కలు పెంచడం వలన సకాలంలో వర్షాలు పడతాయి, మొక్కలు కార్బన్ డయాక్సైడ్ తీసుకొని తిరిగి ప్రాణవాయువుని ఇస్తాయి మనకి, అంతేకాకుండా పక్షులకు మరియు ఉడతలకు ఆహరముగా బాదం కాయలు మీద వుండే తొక్కు, మరియు మండు వేసవిలో కూడా మనకి ఆహ్లాదమైన చల్లని వాతావరణాన్ని కలగజేస్తాయి అని తెలిపారు. ఎక్కువ కాలం బ్రతికి తక్కువ నీటి వసతులలో బ్రతుకుతుంది కాబట్టీ ఈ మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, పురుషోత్తపట్నం సర్పంచ్ బుద్ధ ఆదినారాయణ, గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి, పంచాయతీ సెక్రెటరీ రవ్వ సుబ్బయ్య, మహంతి వెంకట కృష్ణాజి, డివి శంకర్రావు, వాసవి ఐ కేర్ రవితేజ, సునీల్, శ్యామ్, భోగాల వీరారెడ్డి, బారెడ్డి లక్ష్మారెడ్డి, గార్లపాటి శ్రీనివాస్, ఉప సర్పంచ్ చిన్న శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ దశదిన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు



**ఎర్రుపాలెం,నవభూమి,జులై 27:** మండల పరిధిలోని గట్ల గౌరవరం గ్రామ తాజా మాజీ సర్పంచ్ వెర్రు వెంకటరావు ఇటీవల మృతి చెందారు. సత్యనారాయణపురం గ్రామంలో ఆదివారం జరిగిన వెంకట్రావు దశదిన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, వివిధరాజకీయపక్షాల నాయ కులు, గ్రామస్తులు పాల్గొని సంతాపం తెలి పారు. ఈ కార్యక్రమంలో వేమిరెడ్డి సుధా కర్ రెడ్డి, బొగ్గుల గోవర్ధన రెడ్డి,శీలం శ్రీని వాస రెడ్డి,అనుమోలువెంకట కృష్ణారావు, తల్లపురెడ్డి నాగిరెడ్డి, కడియం శ్రీనివాస రావు,బొగ్గుల శ్రీనివాస్రెడ్డి, శీలంవెంకట్రామి రెడ్డి,కూరెళ్ల శంకర్,రామకృష్ణ,వెన్నపూస కృష్ణారెడ్డి,కర్నాటి సుధాకర్రెడ్డి, దోమందుల నాగేశ్వర రావు,గూడేటి బాబురావు, దోమందుల సామేలు, గ్రామ నాయకులు శీలం వరప్రసాద్,బండ్ల ఆత్మప్రసాద్, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాములవారిని దర్శించిన దర్శకుడు బోయపాటి శీను





**భద్రాచలం జూలై 27 నవభూమి ప్రతినిధి:** ప్రముఖ దర్శకుడు బోయపాటి శ్రీను శ్రీరాములు వారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. సాయి మందిరాన్ని సందర్శించిన బోయపాటి జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయి బాబా వారి మందిరాన్ని సినీ దర్శకుడు బోయపాటి శ్రీను ఆదివారం నాడు సందర్శించారు. ఆలయ అధ్యక్షులు కొమ్మనాపల్లి ఆదినారాయణ, ఉపాధ్యక్షులు మాగంటి శ్రీనివాస వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి అబ్బినేని శ్రీనివాసరావు, కోశాధికారి గొర్ల వెంకటేశ్వరరావు వారికి స్వాగతం పలికి శాలువాతో సత్కరించి బాబా వారి చిత్రపటాన్ని అందించారు. అర్చకులు వారి పేరుతో గోత్రనామాలతో అర్చన ఆశీర్వచనం జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సభ్యులు మరియు వల్లభనేని చందు పాల్గొన్నారు

## జిల్లా సిపిఐ కార్యదర్శి సాబీర్ పాషాకు శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి





**కొత్తగూడెం జిల్లా 27 నవభూమి ప్రతినిధి:** అశ్వారావుపేట లో మూడవ సిపిఐ జిల్లా మహాసభలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా మూడవ సారి సాబీర్ పాషా ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మైనారిటీ నాయకులు ఉర్దూఘర్ అధ్యక్షులు డాక్టర్ నయీమ్ ఖురేషి, సాబీర్ పాషా కు శుభాకాంక్షలు తెలిపారు. సాబీర్ పాషా మంచి మిత్రుడు, సోదర సమానుడని అన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ షరీఫ్, ఎండీ ఇక్బాల్, మహమ్మద్ అబ్దుల్ వాహబ్, జమీల్, రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**ఎర్రుపాలెం, 27 నవభూమి ప్రతినిధి:** మండల పరిధి లోని రామన్నపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వ హించారు. 1991- 92 పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జి గీత ఆధ్వర్యంలో ఆహ్లాదకరంగా ఆహ్లాద కరంగా జరుపుకొని పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. 31 సంవత్సరాల క్రితం పాఠశాలలో తమకు విద్య బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయ దంపతులను ఘనంగా సన్మానించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. తమ పదవ తరగతి బ్యాచ్ కు సంబంధించిన వారికి ఎటువంటి అవసరం ఉన్న తమంత అండగా ఉంటా మని ఈ సందర్భంగా తెలిపారు. అదే విధంగా తమ బ్యాచ్ లోని సుందర్ రావు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు ముక్కర వెంకటఅప్పారెడ్డి,శ్రీనివాసరావు, ఖమ్మం పాటి జమయమ్మ ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## మాజీ సర్పంచ్‌లు కాంగ్రెస్‌లో చేరిక



**కొత్తగూడెం జులై 27 నవభూమి ప్రతినిధి:** లక్ష్మిదేవిపల్లి మండలం బొజ్జాలగూడెం, లక్ష్మిపురం మాజీ సర్పంచులు జోగా బక్కయ్య వరుస వసంత్, బరపాటి శ్రీను, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తూమ చౌదరి నాయకత్వంలో ఆదివారం ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి ఆద్వర్యంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, పెదబాబు, పుణెం శ్రీనివాస్, మైనార్టీ జిల్లా కార్యదర్శి ఎండి. గౌస్ పాషా, గుంజ సూరిబాబు, చిట్టిబాబు, వరుస నరసింహారావు, బుర్ర శంకర్, తదితరులు పాల్గొన్నారు

## ఇమామ్ మౌజన్‌ల వేతనాల పునరుద్ధరణకు గడువు పొడిగించాలి


### మైనారిటీ జిల్లా అధ్య క్షులు ఎండీ. యాకూబ్ పాషా



**పాల్వంచ జులై 27 నవభూమి ప్రతినిది:** రాష్ట్రంలోని మసీదులలో సేవలు అందిస్తున్న ఇమామ్, మౌజన్‌ల గౌరవ వేతనాలను పునరుద్ధరణ చేసేందుకు గడువు తేదీని నెల రోజుల పాటు పొడగించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా ఆదివారం ఒక ప్రకటనలో రాష్ట్ర వక్ఫ్ బోర్డు అధికారులను కోరారు. గౌరవ వేతనాలను కొనసాగించటానికి పాన్ కార్డ్, ఆదాయ ధ్రువీకరణ పత్రం సమర్పించాలని అధికారులు చెప్పటంతో వీటిని పొందేందుకు ఇమామ్ మౌజన్ లు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. ఆదాయ దృవీకరణ పత్రం పొందేందుకు రేషన్ కార్డు తప్పనిసరి అయినందున, చాలా మంది ఇమామ్, మౌజన్ లకు రేషన్ కార్డులు లేని కారణంగా, ఆదాయ దృవీకరణ పత్రం పొందటం తలకు మించిన భారంగా ఉందని, దీన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులు అదాయ ధ్రువీకరణపత్రంమును మినహాయించాలని అన్నారు. ఈ మేర కు రాష్ట్ర వక్ఫ్ బోర్డు సీఈవో, రాష్ట్ర మైనారిటీ కార్యదర్శికి లేఖలు కూడా రాయడం జరిగిందని యాకూబ్ పాషా తెలిపారు.

## చిన్నారి మహితా రెడ్డిని ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు

**తల్లాడ, నవభూమి, జూలై 27:** తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ వీడీసీ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ జోనల్ చైర్మన్ దగుల శ్రీనివాసరెడ్డి, లలిత కుమారి దంపతుల మనవరాలు (దగ్గుల ఉమేష్ రెడ్డి సింధు దంపతుల కుమార్తె) మహితా రెడ్డి అన్నప్రాసన వేడుక ఆదివారం వారి స్వగృహం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీటీసీ దొడ్డ శ్రీనివాసరావు, బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రెడ్డిం వీర మోహన్ రెడ్డి, బి ఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి దుగ్గిదేవర వెంకటలాల్, పట్టణ అధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు (జివిఆర్), దగ్గుల నాగిరెడ్డి, కిషోర్ రెడ్డి, తేల్లూరి రఘు, చిన్నారికి అక్షింతలు వేసి ఆశీర్వదించి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని వారు దీవించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు



## పోలీసుల సామాజిక బాధ్యతలో భాగంగా ఘనంగా కవి సమ్మేళనం

### ■ సముద్రాల కిరణ్‌కు ప్రశంసా పత్రం

**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 27:** తెలుగు భాష, సాహిత్యాన్ని ప్రోత్సహించేందుకు తెలంగాణ పోలీస్ శాఖ, జ్యోతి దినపత్రిక సంయుక్తంగా నిర్వహించిన జాతీయ తెలుగు సారస్వత పరిషత్ ఆధ్వర్యంలోని పోలీసుల సామాజిక బాధ్యత కవి సమ్మేళనం శనివారం నగరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి సముద్రాల కిరణ్ ను ప్రత్యేకంగా సన్మానించారు. కవితా పోటీల్లో విజేతగా నిలిచిన ఆయనకు ప్రశంసా పత్రం అందజేసి ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జ్యోతి దినపత్రిక సంపాదకుడు బి.ఎం.ఎస్, జైతెలుగు జైతెలుగు సంస్థ ప్రతినిధులు, పోలీసు శాఖ సీనియర్ అధికారులు, ప్రముఖ సాహితీవేత్తలు పాల్గొన్నారు.